# వక్రమార్గం

**-రేగులపాటి కిషన్‌రావు**

అది సాయంత్రం వేళ. సూర్యుడు అస్తమిస్తున్నాడు. చీకట్లు కమ్ముకొంటున్నాయి. ఆ చీకటి అవినీతిపరుని మనస్సులా ఉంది. రాజేంద్రకు వెలుగు కంటే చీకటి అంటేనే ఎక్కువ ఇష్టం. ఆ సమయంలోనే అతని ఇంటికి అవినీతిపరులు వస్తారు. ఇతడు ఒక ఆఫీసులో అవినీతి పరునిగా పేరుపొందిన అధికారి. అవినీతి మార్గంలో పనిచేయించుకునేవాళ్లు ఈ అవినీతిపరుని ఇంటికి చీకటి పడగానే వస్తారు. ఇతడు అడిగింది వాళ్ళు ఇచ్చి తమ పని పూర్తిచేయండని చెప్పి వెళ్లిపోతారు.

ఈరోజు ఈ అవినీతిపరుడు వస్తానని చెప్పిన ఒక అవినీతిపరుని కోసం ఎదురు చూస్తున్నాడు. ఇంతలో సెల్‌ఫోన్ మోగింది. తను అడిగిన పదివేల రూపాయల లంచం ఇస్తానన్న కాంట్రాక్టర్ ఫోన్ చేస్తున్నాడేమో నని చాలా సంతోషంతో ఈ అవినీతిపరుడు సెల్‌ఫోన్ ఆన్‌చేసి 'హలో' అన్నాడు.

'హలో రాజేంద్రా... ఒరేయ్ రోజురోజుకూ లంచం పరిమాణం పెంచుతున్నావు. డబ్బు గడించి పంది కొక్కులా బలిసినావుకదరా! పందిలా, అడవి దున్నలా బలిసినావు కదరా!... ఈ మాటలన్నీ అందామను కున్నాను. కాని నేను నా సంస్కారం వదులుకొని మాట్లా డలేను. అందుకే అంటున్నాను రాజేంద్రగారూ!..."

రాజేంద్రకు ఒళ్లు మండిపోయింది. "ఎవరు నువ్వు. అనవలసిన మాటలన్నీ అనేసి చివరికి హేళ నగా రాజేంద్రగారూ అంటున్నావా? ఇంతకూ నువ్వెవరు? నువ్వు చెప్పదలచిందేమిటి?"

"చెప్తా... నా మాటలు నీకు కోపం తెప్పించాయా? నీ లంచాల బాధ భరించలేక, నువ్వు అడిగినంత డబ్బు ఇవ్వలేక నలిగిపోతున్న చాలామంది పక్షాన నేను నీకు ఫోన్ చేస్తున్నాను."

"అయితే ఏమిటట"

"ఎందరిదో ఉసురుపోసుకుంటూ సంపాదించిన డబ్బురా నీది. అవినీతి మార్గంలో డబ్బు సంపాదించే వాళ్ల పని పూర్తిచేయడం కోసం, నీ సంతకం కోసం, నువ్వు లంచం అడగడం మాకు అవసరం లేకపోవచ్చు. కాని చట్ట పరిధిలో నువ్వు చేయాల్సిన మాలాంటి పేదవాళ్ల పనులు కూడా చేయకుండా నీ సంతకం కోసం మేము ఇవ్వలేనంత డబ్బు లంచంగా అడుగు తున్నావు. అందుకే అంటున్నాను- నీకు ఏ క్యాన్సర్ రోగమో వచ్చి పురుగులు పడి చావాలని..."

రాజేంద్ర నవ్వాడు. "ఎవరు నువ్వు. నీలాంటి వాళ్లు ఎప్పుడూ మాలాంటి వాళ్లను చూచి ఇలాగే వాగుతారు. నీలాంటి వాళ్లకు ఇలా సంపాదించే అవకాశం లేక మామీద ఏడుస్తారు. మేము కష్టపడతాం. డబ్బు సంపా దిస్తాం. లంచం అన్యాయం అంటావా? నాయకులు కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని పేపర్ వాళ్లు రాయడంలేదా. నువ్వు చదవడం లేదా. వాళ్ల లంచం లక్షలు, కోట్లు అయితే మా అధికారుల లంచాలు వేలల్లో ఉంటే ఉంటాయి. అవకాశం వస్తే నువ్వు కూడా గొప్ప అవినీతిపరుడవే అవుతావు."

## పుడమితల్లికి వందనం

ఓ తల్లీ! భూదేవి/అనాగరిక నాగళ్ళ ఆధునిక ట్రాక్టర్ల
ఆటుపోట్లను భరిస్తూ
పురుగు, ఎరువు మందులను
మౌనంగా మ్రింగి, సిరులు పండించి
కడుపు మంట చల్లార్చే చల్లని తల్లి!
ఫలపుష్ప వృక్షాలతో
పుడమి జీవులను పోషించే కల్పవల్లి!
అందాల పుష్పాలతో ఆహ్లాదం పంచే ఆనందవల్లి!
మృతజీవులను, భగ్నజీవులను
అనామకులను, కీర్తిశేషులను
అనాథలను, అభాగ్యులను
ఒక్కటిగా అక్కున చేర్చుకుందువమ్మా!
బాలుర, వృద్ధుల తడబడు నీడ కలను
సమరవీరుల, హంతకుల పద ఘట్టనలను
సమంగా మౌనంగా భరింతువమ్మా!
నీవెంతటి సహనశీలివి!
నీవెంతటి మమతా వాదివి!
నీవెంతటి సమతావాదివి!!
పుడమితల్లీ! నీకు పాదాభి వందనం!

**-పరుచూరి శ్రీనివాసరావు**

"అవును, నేను అవినీతిపరుడనే అవుతున్నాను. ఇప్పుడు నీ కూతురు మా స్వాధీనంలో ఉంది. ఆమె క్షేమంగా నీ దగ్గరకు చేరాలంటే..."

"మీ పని ఏమిటో చెప్పండి. వెంటనే చేసిపెడ తాను. లంచం ఇవ్వనక్కరలేదు. నా బిడ్డను ఏమీ అనకండి" రాజేంద్ర కంఠస్వరం దీనంగా మారి పోయింది. శరీరం నిండా చెమటలు పట్టాయి.

"ముందు నేను చెప్పేది శ్రద్ధగా విను. ఇకముందు నీ దగ్గరకు ఏ ఫైల్ వచ్చినా, ఏ పనిమీద ఎవరు వచ్చినా చట్టం పరిధిలోనే సకాలంలో పని పూర్తి చెయ్యాలి. ఎవ్వరినీ వేధించవద్దు."

"వేధించను. అన్ని పనులు చట్ట ప్రకారం చేసిపెడ తాను. నా కూతురును వదిలెయ్యండి ప్లీజ్. నా కూతు రును ఏమీ చేయకండి. ఇంకా మీ కోరికలేమిటో చెప్పండి."

"లక్ష రూపాయలు మాకు అందజెయ్యాలి"

"నా కూతురును కిడ్నాప్ చేసి అంత పెద్ద మొత్తం అడిగే నువ్వు చట్టం చట్టం అంటూ మాట్లాడుతున్నావు. ఇది చాలా అన్యాయం..."

"అన్యాయమేమిటి రాజేంద్ర! నువ్వు సంపాదించిన కొన్ని లక్షల అక్రమ సంపాదన నుండి మేము ఓ లక్ష రాబట్టుకోవడానికి నీ బిడ్డను కిడ్నాప్ చేశాము. కిడ్నాప్ చేయడం తప్పే. చట్టవిరుద్ధమే. నువ్వు చట్ట విరుద్ధంగా పనులు చేస్తున్నావు కదా! అం దుకే ఈ చట్ట విరుద్ధ చర్య..."

"సరే ఇస్తాను. ఎక్కడికి తెచ్చి ఇమ్మంటావు"

"నువ్వు తెలివిగా పోలీసులకు తెలిపితే నీ కూతురు నీకు దక్కదు. ఇది మా హెచ్చరిక..."

"నేను పోలీసులకు తెలపను బాబూ! ఇంతకూ డబ్బు ఎక్కడికి తెచ్చి ఇమ్మంటావు"

"ఆ విషయం నీ కూతురే నీకు తెలుపుతుంది. ఇదిగో నీ కూతురుతో మాట్లాడు"

"హల్లో అర్చనా! తల్లీ ఎలా ఉన్నావే?" రాజేంద్ర కంపిస్తున్న కంఠస్వరం వినిపించింది.

"నేను బాగానే ఉన్నాను నాన్నా"

"బాగున్నావా? నిన్ను కిడ్నాప్ చేసింది ఎవరు? ఎలా చేశారు? ఎప్పుడు చేశారు?"

"నేను కాలేజీ నుంచి తిరిగి వస్తుండగా ఒక కారు వచ్చి నా ప్రక్కన ఆగింది. నిన్ను మీ ఇంటి వద్ద దింపే స్తాము. మీ నాన్నగారు రాజేంద్రగారు మాకు తెలుసు అని నన్ను వాళ్ల కారులో కూర్చోబెట్టుకున్నారు. కొద్ది

## ఉగాది కవితా చిత్రం

హృదయ కవాటాన్ని తెరచుకొని-
అలల్లా ఎగిసిపడే భావాలను-
అదుపులో పెట్టుకొంటూ- / ఇంటి ముంగిట-
అరుణ కాంతులను వెదజల్లే-
బాలభానుని సునిశిత స్పర్శకు పులకిస్తూ-
ఏకాంతవేళల్లో- / ఈ అక్షర చిత్రానికి తుదిమెరు
గులు దిద్దుతున్నాను / ఉగాది-
(నా) తెలుగు నాట పండుగలకు ఆది
ఊహించని భవిష్యత్తుకు పునాది
వసంతమన్నా- / వసంత ఋతువు అన్నా-
మోడువారిన జీవితాలు- / వృక్షాలు-
తిరిగి ఆశల వసంతంతో చిగురిస్తాయన్నా-
ఎవరికి ఆశ ఉండదు చెప్పండి!
గుబులు గుబులుగా- /గుండె గొంతుకతో కొట్టాడే-
ఒక మానవ హృదయాన్ని తట్టి లేపినపుడు-
అతని ఎదలో-/ఒక వసంతాగమనాన్ని పూయించినప్పుడు-
చిగురించబోయే అతని బ్రతుకులో-
ఒక ఆనంద తరంగాన్ని నింపినప్పుడు-
ఆశల పల్లకిలో ఊరేగే అతడు- / తెలుగునాట-
నిండు కవితా సోయగాలను వెదజల్లే-
ఒక ఉగాది కవితా తపస్వి./అక్షరాలను వెదజల్లుతూ-
తన మనోవల్మీకం నుండి దూసుకొచ్చే భావాలకు-
అందమైన ఆకృతిని- / నేర్పుగా- / ఓర్పుగా-
చిత్రించే ఒక అక్షర తపస్వి.

❖ ❖ ❖

జీవితం- / (ఒక) సప్తవర్ణాల ఇంద్రధనస్సు
అనుభవాలను పండించే ఒక హృదయ కేదారం.
ఆనందానుభూతులను వెదజల్లే వెన్నెల రాత్రులను-
దుఃఖభాజనమైన చీకటి రాత్రులను-
అందంగా- / ఆనందంగా- / సమన్వయిస్తూ-
అలుపెరుగక-/ముందుకు పరుగులిడే ఒక జవనాశ్వం
అందులో నుండే-/ఆ అనుభూతుల సవ్వడిలో నుండే-
తాదాత్మ్యంతో కూడిన-/ఆ భావనాఝరిలో నుండే-
నా హృదయాన్ని హత్తుకొనే-
చక్కటి ఉగాది కవితా చిత్రం-
నా మనోవల్మీకం నుండి దూసుకొచ్చి-
మిరుమిట్లు గొలిపే కాంతి రేఖలతో-
నా ఇంటి ముంగిట వాలినప్పుడు-
కవితా బంధురంగా- / రసమహితంగా-
ఈ మూల ఒదిగి ఒదిగి-/అక్షర చిత్రాన్ని కూరుస్తున్నాను
నా తెలుగు ప్రజలకు ఆనందాన్ని పూయిస్తున్నాను

**-డాక్టర్ ధూర్జటి వేంకట బాలాజి**

## తగిన న్యాయం

ఎవరు తీసుకున్న గోతిలో
వారే పడే రీతిలో
బోరుబావుల్లో
చిన్నారులు కాకుండా
వాటికి కారకులైనవాళ్ళే
పడటం తగిన న్యాయం.

## కొడవళ్ళు

'వళ్ళు' వంచి శ్రమించితే
మంచి ఫలితముందని చెప్పే
కామ్రేడ్ పంతుళ్ళు / కొడ'వళ్ళు'

## తేడా

మనిషి దేవాలయానికి వెళ్ళేది
శఠగోపం పెట్టించుకోటానికి,
కార్యాలయానికి వెళ్ళేది
దాన్ని మరొకరికి పెట్టడానికి.

## హేట్సాఫ్!

ఎందుకు చెప్పడం / పసికందులకు హేట్సాఫ్!
ఇంటి ముంగిటనే / వాళ్ళవుతుంటేను కిడ్నాప్!

## కొత్త కోణం

పదవి రాగానే / ప్రమాణ స్వీకారం కాగానే
ప్రతి ఒక్కరూ కోరుకునే
కొత్తకోణం అదే కుంభకోణం

## ఫ్రీ

హోటళ్లో / కాఫీ కప్పుకు
సాసర్ ఫ్రీ / హాస్పటల్లో
కడుపు నొప్పికి / 'మరణం' ఫ్రీ

## తేడా

చెంపమీద / కొట్టే వాళ్ళే లేరని
సంబరపడిపోకు;
ఇప్పుడంతా
పొట్ట మీద / కొట్టేవాళ్ళేగా!

-వెలివల సాంబశివరావు

దూరం వచ్చాక ఒకామె నా నోరు మూసేసింది. ఇంకొకరు నా కళ్లకు బట్ట కట్టేశారు. అరగంటసేపు ఎక్కడి కెక్కడికో తీసుకపోయారు. నేనిపుడు ఒక బిల్డింగులో ఉన్నాను. ఈ బిల్డింగు ఎక్కడ ఉందో తెలియడం లేదు నాన్నా! వీళ్ల షరతుల లిస్టు ఇప్పుడు నా చేతిలో ఉంది. చెప్తాను విను. నువ్వు సమయ నియమాలు చక్కగా పాటించాలట. చట్ట విరుద్ధ పనులేవీ చేయొద్దట. లంచం తీసుకోవద్దట. లక్ష రూపాయలు ఇవ్వాలట. ఈ డబ్బు భూ కంప బాధితులకు అందజేస్తారట."

"నిన్ను కిడ్నాప్ చేసి వీళ్లు నాతో నాటక మాడుతున్నారమ్మా. వీళ్లు ఎంత దుర్మార్గులో అర్థమయింది"

"ఏమో వీళ్లు నాకు దుర్మార్గులుగా అనిపించటం లేదు. దుర్మార్గులే అయితే నా పరిస్థితి ఇంకో రకంగా ఉండేదేమో..."

"వివరంగా చెప్పమ్మా"

"వీళ్లు నన్ను ఈ బిల్డింగులోకి తెచ్చాక ఇంటి తలుపులన్నీ మూసేశారు. ఈ ఇంట్లో ఆడవాళ్లు, మగవాళ్లు కలిపి డజన్‌కు పైగానే ఉన్నారు. ఇంతకు ముందే టిఫిన్ పెట్టారు. ఇంట్లోనే అయినా స్వేచ్ఛగా వదిలేశారు. తలలు నరికే కటికవాడు కూడా గొర్రెను స్వేచ్ఛగానే వదులుతాడని మీరంటారా నాన్నా!..."

అవతలి నుండి రాజేంద్ర మాట్లాడకుండా పెద్ద నిట్టూర్పు వదిలాడు.

"నాన్నా! ఇంతవరకు నువ్వు ఎప్పుడు ఎవరి దగ్గర ఎంతెంత లంచం తీసుకున్నావో రాసి ఇవ్వాలట."

"వీళ్ళ షరతులు పాడుగాను. ఇవేం షరతులే తల్లీ..."

ఇంతలో కిడ్నాపర్స్‌లో ఒకడు సెల్‌ఫోన్ తీసుకుని రాజేంద్రతో అన్నాడు "మాకు ఇవ్వవలసిన లక్ష రూపాయలు ఎక్కడ ఎవరికి ఎలా అందజేయాలో చెప్తున్నాను. కాగితం మీద రాసుకో."

రాజేంద్ర ఫోన్‌లో అవతలివాళ్లు చెప్తున్న విషయాలు రాసుకోసాగాడు.

○ ○ ○

"అమ్మా!" అంటూ ఇంట్లో అడుగుపెట్టింది అర్చన.

పది రోజుల తర్వాత అర్చనను కిడ్నాప్ చేసిన యువకులను అరెస్టు చేసినట్టు ప్రముఖ వార్తాపత్రికలలో వార్తలు వచ్చాయి.

ఆ వార్త వచ్చిన మూడు రోజుల తర్వాత లంచం తీసుకుంటూ రాజేంద్ర అవినీతి నిరోధక శాఖ వారికి చిక్కాడని మరో సంచలన వార్త పత్రికలకెక్కింది. ■